జిల్లాలో తేలిక పాటి వర్షం

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 5: జిల్లాలో గురువారం తేలిక పాటి వర్షం కురిసింది. మండలాల వారీగా వర్షపాతం సెంటీ మీటర్లో ఈ విధంగా నమోదైంది. కొత్తగూడ మండంలో 3.6 సె.మీ, గంగారంలో 2.7సె.మీ, బయ్యారంలో 1.5సె.మీ, గార్లలో 2.3సె.మీ, డోర్నకల్‌లో 1.2సె.మీ, కురవిలో 8.1సె.మీ, మానుకోటలో 1.3సె.మీ, గూడూరులో 1.7సె.మీ, కేసముద్రంలో 6.7సె.మీ, నెల్లికుదురులో 8.6సె.మీ, నర్సింహులపేటలో 7.2సె.మీ, చిన్న గూడూరులో 6.5సె.మీ, మరిపెడలో 1.7సె.మీ, దంతాలపల్లిలో 7.2సె.మీ, తొర్రూరులో 7.2సె.మీ, పెద్దవంగరలో 5.3 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

మట్టి గణేశ్ విగ్రహాలను పూజించాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 5: పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణేశ్ విగ్రహాలను పూజించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలన్నారు.

8న బేస్‌బాల్ జట్ల ఎంపిక

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 5: మహబూబాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 8న జిల్లా స్థాయి బేస్‌బాల్ జూనియర్ బాలబాలికల జట్ల ఎంపిక నిర్వహించనున్నట్లు బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ కల్లూరి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2007, 2008, 2009 సంవత్సరంలో పుట్టిన విద్యార్థులు మాత్రమే అర్హులని, వారి స్టడీ, ఆధార్, పుట్టిన తేదీ ధ్రువ పత్రాలను వెంట తీసుకురావాలన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి ఈ నెల 14, 15,16న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, మరింత సమాచారం కోసం 99083 39955నంబర్‌లో సంప్రదించాలన్నారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి

గార్ల, సెప్టెంబర్ 5: రాంపురం పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షంతో రాంపురం, మద్దివంచ జీపీల్లోని 15 గ్రామలకు రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు. శ్రీనివాసరావు, శ్రీను, సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

ముస్లింలకు ప్రాధాన్యమివ్వాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 5: డోర్నకల్, తొర్రూరులోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో పలు సబ్జెక్ట్‌ల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక నాన్ టీచింగ్ పోస్టుల భర్తీలో మైనార్టీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఇస్లాహే మాషిరా ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ అన్నారు. గురువారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఇస్మాయిల్, ఇబ్రహీం, నదీమ్‌ఖాన్, అసద్ అలీ, జాకీర్, ఫయాజ్ పాల్గొన్నారు.

సేవే లక్ష్యంగా పని చేయాలి

పెద్దవంగర(తొర్రూరు), సెప్టెంబర్ 5: సేవే లక్ష్యంగా లయన్స్ ప్రతినిధులు పని చేయాలని లయన్స్ జిల్లా గవర్నర్ కుందురి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు లయన్స్ క్లబ్, వినాయక ఫ్రెండ్స్ 2024-25 సంవత్సర ద్వితీయ కార్యవర్గ ప్రమాణస్వీకార సభలో ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఇంకా తేరుకోని గ్రామాలు

- ఎక్కడ చూసినా మురుగు, దుర్వాసన..
- సహాయక చర్యలు అంతంత మాత్రమే
- తమను ఆదుకోవాలని వదర బాధితుల వేడుకోలు

ఇటీవల కురిసిన అకాల వర్షానికి జిల్లా జలదిగ్బంధంలో చిక్కుకున్నది. పట్టణాలు, గ్రామాలు, ఏజెన్సీ పల్లెల్లోకి వరద చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇండ్లలోకి వరద రావడం, విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చీకట్లో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. గురువారం నాల్గవ రోజు సైతం పలు గ్రామాలు ఇంకా తేలుకోలేదు. ఎక్కడ చూసిన చెత్త చెదారం, మురుగు కనిపిస్తోంది. దుర్వాసన వెధజల్లుతున్నది. అయినా ప్రభుత్వం, అధికారుల సహాయక చర్యలు అంతంత మాత్రమే ఉన్నాయి. నేటికీ తమకు ఎలాంటి సహాయం అందడం లేదని, తినేందుకు తిండి, ఉండేందుకు ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా కొన్ని గ్రామాల్లో సర్వేలు చేసి పంటల నష్టాన్ని ఏవోలు అంచనా వేస్తున్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు.

నర్సింహులపేట: మిరప చేనులో నిలిచిన వర్షపు నీరు

దంతాలపల్లి: దాట్ల గ్రామంలోని వరి పొలంలో మేటలు వేసిన రోడ్డుకు వేసిన కంకర

నెల్లికుదురు/ పెద్దవంగర/నర్సింహులపేట/చిన్నగూడూరు/ దంతాలపల్లి/ మరిపెడ/ కొత్తగూడ/ చిన్నగూడూరు, సెప్టెంబర్ 5: భారీ వర్షాలకు నీటముునిగిన రావిరాల గ్రామం ఇప్పట్లో తేరుకునే పరిస్థితి లేదు. వరద బీభత్సంతో పదుల సంఖ్యలో ఇండ్లు కూలిపోయాయి. చాలా ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇంట్లో వస్తువులన్నీ తడిసిపోయాయి. వచ్చి పోయే వర్షానికి సర్టిఫికెట్లు, ముఖ్యమైన పత్రాలు, వస్తువులను ఆరబెట్టుకుంటున్నారు. వస్తువులు ఇంట్లోకి బయటకు తిప్పడమే సరిపోతాంది. బావులు, నల్లాల నీళ్లు కలుషితమవ్వడంతో అధికారులు అందించే నీళ్ల కోసం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గ్రామంలో సహాయక చర్యలు అంతంత మాత్రమే జరుగుతున్నాయని, మానవత్వం చాటుకొని పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులతో కాలం వెల్లదీస్తున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు వచ్చారు కానీ, తమకు ఎలాంటి సహాయం చేయలేదంటున్నారు. రావిరాల గ్రామ బాధితలకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవాతరణి ఆధ్వర్యంలో 200 మంది బాధిత కుటుంబాలకు గురువారం నిత్యావసర సరుకులను లయన్స్ బాధ్యులు ఎస్ నాగమణి, శ్రీదేవి, రజిత, రాధిక, పద్మ, స్వాతి, విజయ, అనురాధ, ఉమాదేవి, తహసీల్దార్ రాజు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో 26 మంది బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో మొత్తం 2900 ఎకరాల్లో పంటలు నీట మునిగిట్లు మండల వ్యవసాయ అధికారి యాస్మిన్ తెలిపారు. రైతువేదికలో ఆమె విలేకరులతో మాట్లాడారు. రావిరాల, మదనతుర్తి, చిన్ననాగారం, రాజులకొత్తపల్లి, ఆలేరు, కాచికల్, గ్రామాల్లో పంటలను పరిశీలించినట్లు తెలిపారు. 2320 ఎకరాల్లో వరి, 504 ఎకరాల్లో పత్తి, 76ఎకరాల్లో మక్కజొన్న పంటలు నీట మునిగినట్లు తెలిపారు. అదేవిధంగా రావిరాల గ్రామంలో బాధితల సౌకర్యార్థం పునరావస కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, తక్షణమే తెగిపోయిన చెరువులకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ మహబూబాబాద్ నియోజకవర్గ కార్యదర్శి బీ అజయ్‌సారథి ప్రభుత్వాన్ని డామాండ్ చేసింది. గురువారం రావిరాల, రాజులకొత్తపల్లి, ఆలేరు చెరువులను పరిశీలించి మాట్లాడారు. పెద్దవంగర మండలంలోని గంట్లకుంటలో విద్యుత్ స్తంభాలు విరగడంతో జీపీ పరిధిలోని తాగునీటి మోటర్లకు విద్యుత్ సరఫరా సమస్య తలెత్తి రోజులు గడుస్తున్నా విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. చేసేదేమీ లేక జీపీ సిబ్బంది, విద్యుత్ వైర్లు మోసి హెల్పర్ సహాయంతో విద్యుత్ సమస్యను పరిష్కరించే పనులు చేపడుతుండంతో జీపీ సిబ్బందికి పని భారంగా మారింది. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించాలని జీపీ సిబ్బంది కోరుతున్నారు. నర్సింహులపేట మండలాన్ని వదలడం లేదు.. గురువారం సైతం కురిసిన వర్షంతో నాటిన మిరుప పంటలో నీరు నిలిచింది. దీంతో మొక్కలు పసుపుపచ్చగా మారే అవకాశం ఉన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నగూడూరు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం జిల్లా విద్యుత్ అధికారులు విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఎస్ఈ నరేశ్ మండలంలో సందర్శించి జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. విద్యుత్ శాఖకు రూ.25 లక్షల నష్టం జరిగిందని, మన్నెగూడెం, గ్రామాల్లో 80 ఎల్‌టీ పోల్స్, 29 (11కేవీ)పోల్స్, నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు డ్యామేజ్ అయినట్లు తెలిపారు. మరిపెడ మండలంలో విద్యుత్ నష్టాన్ని అంచనా వేసి తక్షణ చర్యలు చేపట్టేందుకు కార్పొరేట్ కార్యాలయ చీఫ్ ఇంజినీర్(నోడల్ అధికారి) కేఎన్ గుట్ట గురువారం మరిపెడను సందర్శించారు. తొర్రూరు డివిజన్ పరిధిలో (33కేవీ) స్తంభాలు, 38,(11కేవీ) ఫోల్స్, 366,11మీటర్ల స్తంభాలు 400 కావాల్సి ఉందన్నారు. 107ట్రాన్స్‌ఫార్మర్లు వరదల్లో మునిగిపోయినట్లు తెలిపారు. దంతాలపలి మండలం కుమ్మరికుంట్ల పెద్దచెరువు కింద వరి పంటలో వరద, రాళ్లు మేటలు వేశాయి. కుమ్మరికుంట్ల- రేపోణి రోడ్డు కోతకు గురైంది. దాట్ల నుంచి చిల్లంచర్లకు వెళ్లే దారిలో నూతనంగా వేసిన రోడ్డు ధ్వంసంమై, పక్కనే ఉన్న కౌలురైతు మిడాతపల్లి ఉప్పలయ్య 20గుంటల పొలంలో కంకర మేటలు వేసింది. పాలేరు వాగు పక్కన ఉన్న పంటల్లో ఇసుక మేటలు వేసింది. మరిపెడలోని సీతారాంతండా వాసులకు కిసాన్ పరివార్ సంస్థ సీఈవో వివేక్ నిత్యావస వస్తువులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో మరిపెడ ప్రాజెక్టు కార్యదర్శి సమ్మెట లలిత ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీలకు నిత్యావసర సరుకులు అందించారు. కొత్తగూడ మండలంలో నష్టపోయిన పంటలను మండల ఏవో ఉదయ్, ఏఈవోలు రైతుల వారీగా క్షేత్రస్థాయిలో పంట నష్టంపై సర్వే చేపట్టారు. రైతుల వివరాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. చిన్నగూడూరు వరి, పత్తి, మిర్చి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. చేలల్లో పెసర్లకు మొలకలొచ్చాయి. రోడ్లు తెగిపోయి, చెరువులకు గండ్లు పడ్డాయి. వర్షంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని ఆకేరు శివారు గ్రామాలు కంటిపై కునుకులేకుండా జీవిస్తున్నారు.

దంతాలపల్లి: రేపోణిలో ధ్వంసమైన మత్తడిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

నర్సింహులపేట, సెప్టెంబర్ 5: భారీ వర్షాల కారణంగా నియోజకవర్గవ్యాప్తంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రూనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బంధం చెరువు, గోలోతండా, వంతడపల కుంట కట్టను ఆయన పరిశీలించి మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా 30 చెరువులు, కుంటలకు గండి పడ్డాయని, ఆకేరు వాగు పరిసర ప్రాంతాల్లోని తండాలు నీట మునగడంతో రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు, పశువులు మృతి చెందిన రైతులకు రూ.50వేలు, మేకలు, గొర్రెలు చనిపోయిన రైతులకు రూ. 5వేలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిచాలని, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో మాధవి, ఎంపీవో యాక య్య, ఐబీ డీఈ రాజకుమార్, నాయకులు ఉన్నారు.

దంతాలపల్లిలో పంటల పరిశీలన

దంతాలపల్లి: వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలు, రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతూ రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మండలంలోని కుమ్మరికుంట్ల, రేపోణి, దాట్లల్లో కూలిపోయిన ఇండ్లు, నష్టపోయిన పొలాలలను ఆయన పరిశీలించి మాట్లాడారు. అనంతరం దాట్ల ప్రభుత్వం పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు. గున్నెపల్లికి చెందిన లబ్ధిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో వివేక్‌రామ్, డీఈ విద్యాసాగర్, నాయకులు పాల్గొన్నారు.

నర్సింహులపేట: 'తెగిన కట్టను చూడకుండా కొస్సకట్ట వరకు వచ్చి ఫొటోలు దిగేందుకేనా ఎమ్మెల్యే వచ్చింది. గుడ్డి గవర్నమెంట్ దున్నపోతు ఈనింది అంటే దొడ్లను కట్టేసినట్టు ఉన్నది' అంటూ రైతులు ఎమ్మెల్యే తీరుపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని బంధం చెరువు తెగిన కట్టను పరిశీలించేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ పిచ్చిరాంతండా మీదుగా ట్రాక్టర్ నడుపుతూ చెరువు మత్తడి దగ్గరికి వచ్చారు. చెరువు తెగిన ప్రాంతం చూడకుండా మత్తడి వద్ద అగడంతో రైతులు తెగిన కట్టను పరిశీలించాలని కోరారు. దీంతో చెరువు కట్ట ఎక్కి తెగిన ఆ ప్రాంతానికి వెళ్లకుండా మత్తడి చివరి కట్ట కింద మత్తడి కొట్టుకపోయిన పొలాన్ని మాత్రమే పరిశీలించి వెనుదిరగడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెగిన చెరువు కట్టను పరిశీలించకుండా ఎందుకు వచ్చారని ప్రశ్నించారు.

రైతులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే

మహబూబాబాద్ రూరల్: అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. గురువారం అయోధ్య, ముడుపుగల్ గ్రామాల్లో అధిక వర్షానికి తెగిన చెరువు, కుంటలు, పొలాలను ఆయన సందర్శించి మాట్లాడారు. రైతులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం నష్ట పరిహారం కింద ప్రతి ఎకరాకు రూ.10వేల చొప్పున, మేటవేసిన పొలాలకు సైతం అందిస్తుందన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులు అందిస్తుందని, ఇండ్లు కొట్టుకుపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఆదుకుంటుందన్నారు.

డ్రోన్‌ను ప్రారంభిస్తున్న గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

సహజ సిద్ధంగా వ్యవసాయం చేయాలి

త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

కేసముద్రం, సెప్టెంబర్ 5: క్రిమిసంహారక మందులు వినియోగించకుండా సహజ సిద్ధంగా వ్యవసాయం చేస్తూ ఆరోగ్యవంతులుగా ఉండాలని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని తాళ్లపూసపల్లిలో నూకల రఘునాథ్‌రెడ్డి, అభినవ్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయ శిక్షణ కేంద్రాన్ని(నమో డ్రోన్ దీదీ)ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పశువుల పెంపకానికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నదని, పశువుల పేడతో సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. కూరగాయలు, ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. పార్టీ అధ్యక్షుడు సొల్లేటి జైపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్, అడిషనల్ కలెక్టర్ డేవిడ్, ట్రాన్స్‌కో డీఈ విజయ్‌కుమార్, ఆర్డీవో అలువేలు, డీఏవో విజయనిర్మల, ఏడీఏ శ్రీనివాస్, డీఎస్పీ తిరుపతిరావు, రైతులు పాల్గొన్నారు.

జ్వరంతో ఒకరి మృతి

విజయ్‌కుమార్ (ఫైల్)

కొత్తగూడ, సెప్టెంబర్ 5: మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన మల్లెల విజయ్ (35) జ్వరంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. మూడు రోజుల క్రితం జ్వరం రావడంతో నర్సంపేటలోని దవాఖానలో చికిత్స పొందుతూ, రక్తకణాలు తగ్గడంతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

మరిపెడ, సెప్టెంబర్ 5: ఆకేరు ఉగ్రరూపంతో నిరాశ్రయులైన మండలంలోని ఉల్లెపల్లి గ్రామానికి చెందిన 150 కుటుంబాలకు ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ గురువారం ఇంటింటికీ రూ.లక్ష విలువైన నిత్యావసర వస్తువులు పంపిణీ చేవారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జరిగిన నష్టానికి అధైర్యపడొద్దని, వర్షం జిల్లాను కోల్కోలేని దెబ్బతీసిందన్నారు. ప్రతి కుటుంబానికి సహాయం అందేలా అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆపదలో నిరాశ్రయులకు నిత్యావసర సరుకులు అందించి దాతృత్వం చాటుకున్న పోలీసులనను పలువురు అభినందించారు. సీఐ రాజ్‌కుమార్‌గౌడ్, నాయకులు నరేశ్‌రెడ్డి, మరిపెడ, సీరోలు ఎస్సైలు సతీశ్‌గౌడ్, సంతోష్, నగేశ్, సిబ్బంది ఉన్నారు.

బయ్యారంలో పోలీసుల చేయూత

బయ్యారం: మండలంలోని మోట్లతిమ్మపురం గ్రామానికి చెందిన వరద బాధితులకు పోలీస్‌శాఖ ఎస్సీ ఆదేశాల మేరకు మానుకోట డీఎస్పీ తిరుపతిరావు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేశారు. పోలీసుల సేవలకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మరిపెడ: నిత్యావసర వస్తువులు అందజేస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మందు డబ్బాతో వ్యక్తి హల్‌చల్

మందు డబ్బాతో వచ్చిన వ్యక్తిని ఎమ్మెల్యే వద్దకు తీసుకెళ్తున్న పోలీసులు

దంతాలపల్లి, సెప్టెంబర్ 9: ఎమ్మెల్యే తనను అవమానించాడంటూ వ్యక్తి మందు డబ్బాతో హల్‌చల్ చేశాడు. గురువారం దాట్ల గ్రామానికి వచ్చిన డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతుండగా ఓ వ్యక్తి తరుచూ అడ్డు పడుతుండడంతో 'పాఠశాలకు తాగి వచ్చి సమవేశానికి భంగం కలిగించవద్ద' అని అన్నాడు. అక్కడే ఉన్న కొండ వెంకన్న ఎమ్మెల్యే తననే అన్నాడని, అందరి ఎదుట తనను అవమానించాడంటూ ఇంటికి వెళ్లి పురుగుల మందు డబ్బా తీసుకొచ్చి హల్‌చల్ చేశాడు. అక్కడే ఉన్న పోలీసులు డబ్బాను స్వాధీనం చేసుకొని వెంకన్నను ఎమ్మెల్యే వద్దకు తీసుకెళ్లగా, జరిగిన విషయం చెప్పి సముదాయించి పంపించారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఎంపీ బలరాంనాయక్

ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకుంటున్న పద్మ, రాజేందర్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 5: ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంపీ పోరిక బలరాంనాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన టీచర్స్ డేలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సన్మార్గంలో నడిపించే శక్తి అన్నారు. జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పనిచేసి, ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను అదనపు కలెక్టర్లు డేవిడ్ లెనిన్ వత్సల్ టోప్పో, మండల విద్యాశాఖ అధికారులతో కలిసి శాలువాతో సత్కరించారు. డోర్న కల్ మండలం చిలుకోడు జడ్పీ హెచ్ఎస్ పాఠశాల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు పద్మ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు. అదే విధంగా కురవి మండలంలోని రాయినిపట్నం పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న బీ రాజేందర్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనందున కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సవ్ టోప్పో, డేవిడ్, ఎంపీ బలరాంనాయక్, డీఈవో రాజేశ్వర్ ప్రశంసాపత్రం అందించి సన్మానించారు. కార్యక్రమంలో డీఈవో రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి నిరసన

మహేశ్ ఇంటి ఎదుట నిరసన తెలుపుతున్న కల్పన

నర్సింహులపేట, సెప్టెంబర్ 5: ప్రియురాలిను పెళ్లి చేసుకుంటానాని చెప్పి నిరాకరించడంతో గురువారం మండలంలోని వంతడపలలో ప్రియుడి ఇంటి ఎదుట నిరసన వ్యక్తం చేసింది. బాధితురాలి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన జంపాల కల్పన అదే గ్రామానికి చెందిన ముండ్ల మహేశ్ రెండేళ్ల క్రితం ప్రేమించుకున్నారు. ఇంటివారు బలవంతంగా సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం కొత్తగూడేనికి చెందిన వ్యక్తితో 9 నెలల క్రితం వివాహం చేశా రు. కానీ తన ప్రేమను వదులుకోలేక ఆగస్టు 29న మహే శ్ ఫోన్ చేసి తొర్రూరుకు ర మ్మని చెప్పాడు. వచ్చిన కల్పనను బైక్‌పై ఇంటికి తీసుకెళ్లిన తర్వాత పెళ్లికి నిరాకరించాడని ఆరోపిస్తూ మహేశ్ ఇంటి ఎదుట నిరసన వ్యక్తం చేస్తుంది. ఎస్సై సురేశ్‌ను వివరణ కోరగా విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

నష్టపోయిన బాధితుల వివరాలు తెలుసుకుంటున్న ఏసీ లెనిన్ వత్సల్ టోప్పో

అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కురవి, సెప్టెంబర్ 5: మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులు రికార్డులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కురవిలోని పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులను, మోద్గులగూడెంలో వరదల వల్ల నష్టపోయిన బాధితుల ఇళ్లను పరిశీలించారు. బాధితులకు అందుతున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహస్వామి, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, డాక్టర్ విరాజిత, పాఠశాల ప్రిన్సిపాల్ ఉన్నారు.

వరద బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న రెడ్యానాయక్

వరద బాధితులను ఆదుకోవాలి : రెడ్యానాయక్

డోర్నకల్, సెప్టెంబర్ 5: వరద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం ముల్కలపల్లి శివారులో కూలిన ఆకేరు వాగు బ్రిడ్జి, కొట్టుకుపోయిన వరి, మిర్చి, పత్తి పంట పొలాలు, రోడ్లను పరిశీలించారు. దుబ్బ గడ్డ తండా వరద బాధిత కు టుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. ఆకేరు వాగు బ్రిడ్జి నిర్మించి రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం, వరద బాధిత కుటుంబాలకు ఇంటికి రూ. 50వేలు ఇవ్వాలన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని, అధైర్యపడొద్దని సూ చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగోత్ మోహన్, కౌన్సిలర్ బోరగళ్ల శరత్‌బాబు, బీఆర్ఎస్ నాయకులు మధు, మాన్యూ పాట్నీ, సామినేని సతీశ్, గుగులోతు వీరన్న, రేపాకుల కృష్ణ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు నాగజ్యోతి పరామర్శ

తిరు